
అందరూ స్పష్టంగా సంభాషించగలగాలి


సంభాషణ దోషాలను నివారించు విభాగము
అఖిల భారత వాక్ మరియు శ్రవణ సంస్థ
మానసగంగోత్రి, మైసూరు – 570006
ఫోను నంబరు : 0821-2514449, 2515805, 2515410, 2514313, 2515218, 2515618
ఫ్యాక్స్ నంబరు: 0821-2510515
ఇ-మెయిల్ : aiish_dir@yahoo.com
వెబ్‌సైటు: www.aiishmysore.com



పనిచేయు వేళలు: 9.00am నుండి 5.30pm వరకు (శనివారం మరియు ఆదివారం సెలవు)



# ఇకపై సులభం!!
# మీ పిల్లల మాట్లాడే శక్తిని పరీక్షించుకొనుటకు

## గుర్తుపెట్టుకోండి మరియు కాపాడుకోండి

వినడం మరియు మాట్లాడడం ప్రతి శిశువుకు అత్యవసరం



# పరిశీలన పట్టిక


సంభాషణ దోషాలను నివారించు విభాగము
అఖిల భారత వాక్ మరియు శ్రవణ సంస్థ
మానసగంగోత్రి, మైసూరు – 570006
ఫోను నంబరు : 0821-2514449, 2515805, 2515410, 2514313, 2515218, 2515618
ఫ్యాక్స్ నంబరు: 0821-2510515
ఇ-మెయిల్ : aiish_dir@yahoo.com
వెబ్‌సైటు: www.aiishmysore.com


అందరూ స్పష్టంగా సంభాషించగలగాలి



# మీ శిశువు యొక్క వినికిడి మరియు మాటల పరీక్ష

## ప్రతి ప్రశ్న చదివి మీ జవాబు **అవును** లేదా **కాదు** చెప్పండి

పరిశీలన పట్టిక

| టిక్ చేయండి ☑ అవును, కాదు | వినికిడి/అర్ధంచేసుకునే సామర్ధ్యం — మీ శిశువు | శిశువు వయస్సు | మాట్లాడే సామర్థ్యం — మీ శిశువు | టిక్ చేయండి ☑ అవును, కాదు |
|---|---|---|---|---|
| | ❖ మాటలను వినగలడా ?<br>❖ పెద్ద శబ్దాలను విన్నప్పుడు ఉలిక్కిపడతాడా లేదా ఏడుస్తాడా?<br>❖ పెద్ద శబ్దాలు విన్నప్పుడు నిద్ర లేస్తాడా?<br>❖ మీరు మాట్లాడినప్పుడు మీ వైపు చూస్తాడా?<br>❖ మీరు మాట్లాడినప్పుడు నవ్వుతాడా?<br>❖ మీరు మాట్లాడినపుడు మీ ధ్వని గుర్తుపట్టి ఏడుపు ఆపుతాడా ? | 0-3 నెలలు | ❖ ఉల్లాసకరమైన శబ్దములు చేస్తాడా ?<br>❖ మీరు ఆడుతుండగా తరచుగా మీ వైపు చూస్తాడా ?<br>❖ పదే పదే ఒకే శబ్దములను (కుడుడుడు, గూడూడూడూ) చేస్తున్నాడా ?<br>❖ వేరు వేరు అవసరాలకు రక రకాలుగా ఏడుస్తున్నాడా ?<br>❖ మిమ్మల్ని చూసినప్పుడు నవ్వుతాడా ? | |
| | ❖ మాట్లాడేటప్పుడు ధ్వని మార్పులను (కోపం, సంతోషం...) గుర్తించగలడా ?<br>❖ కొత్త శబ్దాలకు (తలుపు, పిల్లి, కుక్క శబ్దాలకు) తిరిగి చూస్తాడా ?<br>❖ శబ్దాలు చేసే ఆట బొమ్మలను గుర్తించగలడా ? | 4-6 నెలలు | ❖ చేసే పలు శబ్దాలు, మాటల వలే వేరె వేరె శబ్దాలు (ప, బ, మ.. వంటివి) కలిగి ఉండునా ?<br>❖ మీరు ఏదైనా పని చేస్తే ఆ పని మళ్ళి చేయించుటకు మీ శిశువు మాటలతో లేక సైగలతో వ్యక్తపరుస్తాడా ?<br>❖ మీతో ఆడుకుంటుండగా లేదా వంటరిగా వదిలేసినప్పుడు గొంతుతో ధ్వనులను చేస్తాడా ? | |
| | ❖ వాడుక వస్తువుల పేరు(గిన్నె, మంచము...) గుర్తుపడతాడా ?<br>❖ "ఇక్కడకు రా", "ఇంకా కావాలా?" వంటి సాధారణమైన ఆదేశాలకు ప్రతిస్పందిస్తాడా ?<br>❖ "దోబుచ్చి" వంటి ఆటలు ఆడుతుండగా ఆనందిస్తాడా ?<br>❖ పేరు పిలిచినప్పుడు మీ శిశువు ప్రతిస్పందిస్తాడా ?<br>❖ మాట్లాడుతున్నప్పుడు వింటాడా ? | 7 నెలల నుండి 1 సంవత్సరము వరకు | ❖ అస్పష్టంగా అయినను, మీ శిశువు ఒకటి లేదా రెండు పదాలను ఉపయోగించి మాట్లాడగలడా ? ఉదా: అమ్మ, నాన్న......<br>❖ మీ శిశువు చేసే కూని రాగాల్లో, చిన్న మరియు పెద్ద ధ్వనులు ఉన్నాయా (టాటా, దాదా, కూకూకూ, బీబీబీ.. వంటివి) ?<br>❖ మీ శిశువు మీ మాటలను అనుకరిస్తున్నాడా ?<br>❖ మీ శిశువు మీ దృష్టి తనవైపు మళ్లించుటకు వివిధ మాటలను లేక ధ్వనులను చేస్తాడా? | |
| | ❖ మీరు మీ శిశువుకి చిత్రము పేరు చెప్పినచో పుస్తకములో గుర్తించగలడా ?<br>❖ శరీర భాగముల యొక్క పేర్లు చెప్పినప్పుడు గుర్తించగలడా ?<br>❖ మీరు చెప్పిన సరళ (సాధారణమైన) ఆదేశాలను లేదా ప్రశ్నలను అర్థంచేసుకోగలడా ? (ఉదా: బొమ్మ క్రింద పెట్టు, నాన్నకి ముద్దు పెట్టు...)<br>❖ సరళమైన ధ్వనులు, చిట్టి పాటలు వినడానికి ఇష్టపడతాడా ? | 1-2 సంవత్సరముల వరకు | ❖ ప్రతి నెల కొత్త పదాలను నేర్చుకుని ప్రయోగిస్తాడా ?<br>❖ అమ్మ ఎక్కడ"? "వెళ్ళు, "టాటా, "అది ఏమిటి"? వంటి ఒకటి/రెండు పదాలను ఉపయోగిస్తున్నాడా?<br>❖ మాట్లాడే ప్రయత్నంలో మీ శిశువు రెండు పదాలను చేర్చి మాట్లాడగలడా ?<br>❖ వాడే పదాలలో రక రకమైన ధ్వనులను ఉపయోగిస్తున్నాడా ? | |
| | ❖ "వెళ్ళు-ఆగు", "క్రింద-పైన", "లోపల-బయట", "పెద్ద-చిన్న"వంటి పదముల మధ్య తేడా అర్థంచేసుకోగలడా ?<br>❖ టెలివిజన్ శబ్దము, టెలిఫోన్ రింగ్, తలుపు తట్టుటవంటి ధ్వనులను గుర్తించగలడా ?<br>❖ ఒకే సారి రెండేసి పనులు చెప్పితే అర్థం చేసుకోగలడా? (ఉదా: పెన్ను తీసుకొని బల్ల పైన పెట్టు)? | 2-3 సంవత్సరముల వరకు | ❖ ప్రతి ఒక్కదానిని వివరించుటకు ఎద్దైనా పదం ఉపయోగిస్తాడా?<br>❖ మీతో మాట్లాడుటకు గానీ, ఏదైనా అడగడానికి గానీ 2 నుండి 3 పదాలు ఉండే వాఖ్యాలను ఉపయోగిస్తున్నాడా?<br>❖ ఎక్కువ శాతం మీ శిశువు మాట్లాడిన మాటలు మీకు స్పష్టంగా అర్థం అవుతున్నాయా?<br>❖ మీ శిశువుకి ఏదైనా వస్తువు అవసరం ఐతే దానిని పేరు పెట్టి అడుగుతాడా? | |
| | ❖ మీరు పక్క గదిలో నుండి పిలిచినప్పుడు వింటాడా ?<br>❖ రేడియో, టి.వి శబ్దములను ఇంట్లో ఇతర కుటుంబసభ్యులవలే వినగలుగుతాడా ?<br>❖ ఏమిటి, ఎందుకు, ఎక్కడ వంటి సాధారణ ప్రశ్నలకు సమాధానము చెబుతాడా? | 3-4 సంవత్సరముల వరకు | ❖ తన స్కూలు వద్ద గానీ, తన స్నేహితుల ఇంటి దగ్గర గానీ జరిగిన విషయాలను మీతో చర్చిస్తాడా?<br>❖ అక్షరాలన్నీ (ర, ల, త మరియు స లను వదలి మిగతావి) సరిగ్గా పలుకుతున్నాడా?<br>❖ మాట్లాడేటప్పుడు సులభముగా తప్పులు లేకుండా (ఒకే పదమును పదే పదే చెప్పకుండా) మాట్లాడుతున్నాడా ?<br>❖ మాట్లాడినప్పుడు మీ కుటుంబ సభ్యులకే కాకుండా బయటి వాళ్ళకు కూడా స్పష్టంగా అర్థం అవుతున్నాయా ?<br>❖ 4 లేదా ఎక్కువ పదాలు ఉండే వాఖ్యాలను ఎక్కువగా ఉపయోగిస్తున్నాడా ? | |
| | ❖ ఇంట్లో మరియు బడిలో చెప్పినవన్నీ విని అర్థం చేసుకుంటున్నాడా?<br>❖ కథ చెబుతుండగా శ్రద్ధగా విని, కథకు చెందిన ప్రశ్నలకు సమాధానము ఇవ్వగలడా? | 4-4 ½ సంవత్సరముల వరకు | ❖ మాట్లాడుతున్న ధ్వని అందరి పిల్లల లాగే స్పష్టంగా ఉన్నదా ?<br>❖ ఎక్కువ సమాచారం అందించే వాఖ్యాలను ఉపయోగిస్తున్నాడా? (ఉదా: మా ఇంట్లో రెండు ఎర్ర బంతులు ఉన్నాయి . . . )<br>❖ మీ శిశువు మీకు కథ శ్రద్ధగా ఒకే అంశం మీద చెప్పగలడా ? | |
| | | 4 ½- 5 సంవత్సరముల వరకు | ❖ తోటి పిల్లలతో మరియు పెద్దలతో సులభముగా మాట్లాడగలుగుతాడా?<br>❖ ఒకటి లేదా రెండు అక్షరాలు తప్ప అన్నీ సరిగ్గా మాట్లాడుతున్నాడా ?<br>❖ మీ కుటుంబంలోని మిగతా అందరిలాగే మీ శిశువు వ్యాకరణము ఉపయోగించి మాటా డుతున్నాడా ? | |

## ఫలితాలు

మీ శిశువు యొక్క వినికిడి, మాటల సామర్థ్యం మరియు భాషా సామర్థ్యం సాధారణంగా ఉందా/లేదా అని పరీక్షించండి

మీ జవాబులను, క్రింది విధంగా తెలుపబడిన శిశువు యొక్క వయస్సుతో పోల్చి చూడండి

అన్నింటికీ మీ సమాధానము **'అవును'** అయితే: **'మంచిది'** మీ శిశువు యొక్క వినికిడి, మాటలు మరియు భాష సామర్థ్యంలో ఎటువంటి దోషములు లేవు

ఒకటి - రెండు ప్రశ్నలకు మీ సమాధానము **'కాదు'** అయితే: **'జాగ్రత్త పడవలెను'** మీ శిశువుకు వినికిడి, మాటలు మరియు భాషలో దోషములు ఉండవచ్చును

మూడు ప్రశ్నలకు పైగా మీ సమాధానము **'కాదు'** అయితే: **'వెంటనే చర్య తీసుకోవలెను'** వైద్యుడిని సంప్రదించవలెను.